


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్,ఆగస్టు31, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం వరద బాధితులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు.కుండపోత వానలతో అతలాకుతలమైన మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఆదివారం ఆమె పర్యటించారు.తిమ్మాపూర్, రాంపూర్,తపాలాపూర్ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగారు.నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.ఇంటింటికీ వెళ్లి బాధితులతో మాట్లాడారు.ప్రజలతో సమావేశమై వాళ్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు, దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందజేస్తామని చెప్పారు.వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జిల్లాకు రూ.కోటి చా వ్)) న సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.సుగుణక్క వెంట నాయకులు ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాదవ్. సునీల్. చిందం చంద్రయ్య, ప్రదీప్,కోవా శాంతయ్య,గుగులావత్ రవి, కనక వెంకటేష్,గుండా లచ్చయ్య,కోవా భూమయ్య, శంకరయ్య, జాడి రాజన్న, గోలకొండ రాజన్న, దాసరి వెంకటేష్, చిందం ముత్తయ్య,తపలాపూర్ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ,ఏఎంసీ డైరెక్టర్ నర్సయ్య,మామిడి శ్రీనివాస్,సత్తయ్య, ఉప్పు సత్తయ్య,పద్మారావు,సురక్ష తదితరులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడి మృతి

**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమల్ల రాజ్ కుమార్ అనే యువకుడు రోడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జూన్ 16న జగిత్యాలలో బంధువులు ఇంట్లో జరిగిన ఓ కార్యక్రమానికి బైక్ పై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ధర్మపురి మండలం సమీపంలో గల పెద్దగుట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గత 75 రోజులుగా కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.


రాజ్ కుమార్ ( ఫైల్ ఫోటో )

### సింగరేణి గిరిజన ఉద్యోగుల
## సమస్యల పరిష్కారానికి కృషి
### - సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధరావత్ పంతుల నాయక్
### - మందమర్రి ఏరియా అధ్యక్షులుగా రాము నాయక్

**మందమర్రి, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం 7856/2001 సమీక్ష సమావేశం ఆదివారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్‌లో బెల్లంపల్లి రీజియన్



ఆర్గనైజింగ్ కార్యదర్శి భూక్య పరశురాం, లైజన్ అధికారి గుగులోత్ బాబు జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ మాట్లాడుతూ సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏరియా సివిల్ ఇంజనీర్ బానోత్ రాము నాయక్‌ను గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ దుప్ సింగ్, ఉపాధ్యక్షులుగా గుగులోత్ రాంబాబు ,రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అశోక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్య ప్రవీణ్ , కోశాధికారిగా బాలకృష్ణ,సంయుక్త కార్యదర్శిగా భూక్యా రవిని ఎన్నుకోవడం జరిగింది. మందమర్రి ఏరియా ( మిగితా...2లో )



## గంజాయి సాగు చేస్తున్న ఇద్దరి అరెస్ట్ ఎస్ ఐ ఇమ్రాన్ ఖాన్

**నేరడిగొండ. ఆగస్టు 31. సూర్య మేజర్ న్యూస్.**
అక్రమంగా గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. మండలంలోని గోవింద్ పూర్ గ్రామంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ ఐ ఇమ్రాన్ ఖాన్ సిబ్బందితో గోవింద్ పూర్ గ్రామ శివారులోని రాజు జాదవ్ పంట చేనులో తనిఖీ చేయగా పత్తి పంట మధ్యలో గంజాయి అంతర్ పంటగా సాగు చేస్తున్న రని ఎస్ ఐ తెలిపారు. 57 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విలువ రెండు లక్షల 85000 ఉంటుందని తెలిపారు. అలాగే విజేష్ రాథోడ్ పంటచేనులో తనిఖీ చేయగా పత్తి పంట మధ్యలో గంజాయి పంట సాగుచేస్తున్నట్టు తెలిపారు. 27 గంజాయి మొక్కలను స్వాధీన పరుచుకున్నారు నీటి విలువ రూ, 11,5,000 ఉంటుందని తెలిపారు. ఎవరైనా అక్రమంగా చట్ట వ్యతిరేక గంజాయి సాగు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

## 15 క్వింటల్లా నకిలీ డిటర్జెంట్ స్వాధీనం
### - డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రూపేష్ అగర్వాల్ అనే వ్యక్తి అమరావతి నుండి నకిలీ గడి డిటర్జెంట్ ను తీసుకువచ్చి ఆదిలాబాద్ మరియు మహారాష్ట్రలోని జివితి ప్రాంతానికి చెందిన వ్యాపారులకు అమ్మే క్రమంలో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తామ్సి బస్టాండ్ ప్రాంతం నందు విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ ఎస్సై విష్ణు ప్రకాష్ మరియు సిబ్బంది బొలెరో వాహనం నందు 60 బ్యాగులలో దాదాపు 15 క్వింటల్లా నకిలీ డిటర్జెంట్ ఒక కిలో ప్యాకెట్లను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రికాముఖంగా వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి నకిలీ వాటిని చలామణిలో ఉన్న తగిన సమాచారాన్ని పోలీసు వ్యవస్థకు అందజేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కేసు నమోదైన నలుగురిలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఏ ఫోర్ నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్సై విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్:**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి సెంటర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనియెడల బిజెపి



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,పులగం తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల కోశాధికారి రాచర్ల సురేష్,సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్ ఆవుల చందు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి
## అండగా జనసేన పార్టీ

**కడెం, ఆగస్టు 31,సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం మండలానికి చెందిన నాగుల లక్ష్మి నరసింహ స్వామి రోజువారి రిత్యా కడెం ప్రాజెక్టులో చేపలు పట్టేవాడు.అయితే కొద్ది రోజుల క్రితం చేపలు పట్టడానికి వెళ్లి ప్రాజెక్టులో విసిరిన వల కాళ్లకు చుట్టుకొని తీవ్ర ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుని భార్య రేవతి అంతకుముందే చనిపోయింది. నాగుల లక్ష్మీనారాయణ స్వామికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. ఇట్టి విషయాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జనసేన పార్టీ ఇంచార్జి సైదుల శ్రీనివాస్‌కి తెలియజేయగా తన వంతుగా పదివేల ఆర్థిక సహాయాన్ని అందించాడు.అంతటితో ఆగకుండా జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి శంకర్ దృష్టికి తీసుకువెళ్లి, ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా లక్ష్మీనారాయణ స్వామికి చెందిన ఐదు లక్షల ఇన్సూరెన్స్‌కు సంబంధించిన చెక్కును సేనాని సభలో లక్ష్మీనారాయణ స్వామి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వీరి కుటుంబానికి పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఇందులో పలువురు పాల్గొన్నారు.



# ఎస్సీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేద్దాం - జె నర్సింగ్

**శ్రీరాంపూర్ ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్:** శ్రీరాంపూర్ ఆర్కె- 6 ఆర్ట్స్ ఎయిమ్స్ స్కూల్ లో ఆదివారం ఎస్సీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ పాల్గొని ప్రసంగిస్తూ జిల్లాలోని అన్ని ఏరియాలలో ఎస్సీ సంక్షేమ సంఘం కమిటీలు వేస్తూ సంఘని మరింత బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చలనే కుట్ర చేస్తూ రిజర్వేషన్లను మార్చాలనే కుట్రలను కుతంత్రాలను కుకిటివేళ్ళతో పెకిలించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వాదులు సిద్ధం కావాలని కోరారు.ఈ సమావేశం సందర్భంగా సంఘం నిర్మాణం బలోపేతం కోసం నలదిక్కుల వ్యాపించడం కోసం జిల్లా వ్యాప్తంగా కమిటీలను నియమిస్తున్నాము అన్నారు. అందులో భాగంగానే విద్యార్థి యువజన ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి అంబేద్కర్ సిద్ధాంతం ఆశయవాదిగా నేటికీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్న శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్ కె 6 సాయి నగరు కు చెందిన మామిడి నాగరాజును జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ కండువాకప్పి నియామక పత్రాన్ని అందించారు. అలాగే విద్యార్థి సంఘంలో పనిచేసి సామాజిక సేవ భావంతో ఎన్నో సామాజిక ప్రజా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిన శ్రీరాంపూర్ బస్టాండ్ వాటర్ ట్యాంక్ ఏరియా కు చెందిన కాల్వ సురేష్ ను నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం నస్పూర్ మున్సిపాలిటీ పరిధి అధ్యక్షులు పార్లపల్లి సారయ్య, ఏరియా అధ్యక్షులు పుట్ట రవి, నాయకులు పి కుమార్, బి శంకర్, డి వెంకన్న, ఇన్చార్జి కౌటం కృష్ణ, దొంత మురళి, శ్యాముల్, మహిళ నాయకురాలు వేముల మల్లమ్మ, కౌటం లక్ష్మి, సుఖాసి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
### - సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధరావత్ పంతుల నాయక్

మొదటి పేజీ తరువాయి...

మైన్స్&డిపార్ట్మెంట్ కమిటీలను ఎన్నుకున్నారు. కాసిపేట-2 గని నుండి బోడ కాసిం అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీగా భూక్యా అజయ్, కాసిపేట 1 నుండి ఫిట్ సెక్రటరీగా బి.రాజ్ కుమార్ అసిస్టెంట్ ఫీట్స్ సెక్రటరీగా బాలాజీ,కేకే 5 గని నుండి పిట్ సెక్రటరీగా ఆత్రం మారుతి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా గుగులోత్ రాజేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ మాట్లాడుతూ ముందుగా ఎన్నుకోబడిన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏరియాలోని గిరిజన సింగరేణి ఉద్యోగులు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా ఏరియా కమిటీకి తెలియజేయాలి కానిపక్షంలో సెంట్రల్ కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సింగరేణి గిరిజన ఉద్యోగులు సమిష్టిగా ఉండాలని దక్కవలసిన హక్కుల గురించి పోరాడాలని అన్నారు. కొంతమంది కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సెంట్రల్ కమిటీ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. ఏరియాలో క్వార్టర్లు, రోస్టర్ పాయింట్ ప్రకారం గిరిజన ఉద్యోగులకి దక్కవలసిన పదోన్నతుల వివిధ అంశాలను చర్చించారు.అనంతరం నూతన కేంద్ర కమిటీ సభ్యులను,ఏరియా కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షులు తారాచంద్ , బెల్లంపల్లి ప్రెసిడెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ వెల్‌నెస్ 'వరల్డ్ ఆఫ్ నీమ్' ఆవిష్కరణ

**ఆదిలాబాద్,ఆగస్టు31,సూర్య మేజర్ న్యూస్ :** హిమాలయ వెల్‌నెస్ తన ప్రసిద్ధ నీమ్ ఫేస్‌వాష్ 25 ఏళ్ల వారసత్వాన్ని కొనసాగిస్తూ, మొటిమలపై అవగాహన పెంపొందించేందుకు 'వరల్డ్ ఆఫ్ నీమ్' కార్యక్రమాన్ని తాజాగా ముంబైలో ప్రారంభించింది.భారతదేశంలో సుమారు 20 కోట్ల యువత మొటిమలతో బాధపడుతుండగా, ఎక్కువమంది




ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అపోహలను తొలగించడం, సహజమైన పరిష్కారాలపై అవగాహన కల్పించడం ఈ ఈవెంట్ లక్ష్యం.డెర్మటాలజిస్ట్ డాక్టర్ రష్మి శెట్టి ఆధ్వర్యంలో ప్యానల్ చర్చ జరగగా, సినీ నటి నితాన్షి గోయల్ యువతను ప్రోత్సహిస్తూ, "పింపుల్స్ ఎదుగుదలలో భాగం మాత్రమే, దాచుకోవాల్సినవి కావు" అని అన్నారు.ఈ సందర్భంగా హిమాలయ కొత్త '5 పార్ట్స్ ఆఫ్ నీమ్' ఫార్ములేషన్ ఫేస్‌వాష్‌ను ఆవిష్కరించింది. మొటిమల నియంత్రణలో ఇది మరింత సమర్థవంతమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.హిమాలయ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ, "చర్మ సంరక్షణ మృదువుగా, సమర్థవంతంగా ఉండాలి. కొత్త ఫార్ములా ఆ దిశగా మరో ముందడుగు" అని తెలిపారు. మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ ప్రకారం, జెన్ జెడ్ తరం సహజమైన, సైన్స్ ఆధారిత పరిష్కారాలను కోరుకుంటోంది, నీమ్ ఆ నమ్మకానికి ప్రతీక అని అన్నారు.ఈవెంట్‌లో భాగంగా హిమాలయ 'పింపుల్ పాజిటివిటీ డే' ఉద్యమాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 5 లక్షలకుపైగా విద్యార్థులకు మొటిమలపై సరైన అవగాహన కల్పించేందుకు స్కూల్ ప్రోగ్రామ్ చేపట్టనుంది.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి .. ఎస్సై పూజ

**సిరికొండ,సూర్య మేజర్ న్యూస్:** వినాయక చవితి వేడుకల సందర్భంగా సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామంలో గణేష్ మండపాన్ని శనివారం ఎస్సై పూజ సందర్శించారు. మండపంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించిన ఆమె గ్రామ యువతతో మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేనందున వాటిని వినియోగించరాదని తెలిపారు. గ్రామ పెద్దలు, యువత సహకారంతో ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ రావు, జుగ్నక్ కృష్ణ, పంద్రం రమేష్, ఆత్రం హనుమంతు, సిడం శ్రీకాంత్, పంద్రం విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సత్కారం
### - పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పై దృష్టి సారించాలి
### - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ లు ముంతాజ్ అహ్మద్, ఎస్ దిలీప్



ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇరువురు అధికారులకు జిల్లా క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని శాలువా పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి సాగనంపారు. ఉద్యోగం నందు భర్త ఎలాంటి చింతలు లేకుండా విధులు నిర్వర్తించాలంటే భార్య సహకారం ఎంతగానో ఉంటుందని, భార్యాభర్తలు ఇద్దరిని సత్కరించడం జరిగింది. ఇరువురు అధికారులు 35 సంవత్సరాల పైబడి పోలీసు వ్యవస్థకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందడం వారు చేసిన సేవలను పోలీసు వ్యవస్థ చిరకాలం గుర్తించుకుంటుంది.సంఘవిద్రోహశక్తులతో పోరాటంలో, శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు కీలక పాత్ర పోషించిన సిబ్బంది ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా సర్వీస్ నందు ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ పొందడం గర్వకారణం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది వామన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

జన్నారం, సూర్య మేజర్ న్యూస్



హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో అఖిల భారత బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదివారం ఉన్న సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలోని బీసీ కులాల వారికి స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగాలు, ప్రమోషన్లలో సైతం చట్టసభల్లో 50% ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు కల్పించాలని అంబేద్కర్ విగ్రహానికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు బీసీ సంఘం మండలాధ్యక్షులు గూడా అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా మండల నాయకులు కడార్ల నరసయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, సంద గోపాల్, ఆంధ్ర పురుషోత్తం, కాసెట్టి రాజన్న, రాగుల శంకర్, శ్రీరాముల భూమాచారి, గుడ్ల రాజన్న, బాలిన మధు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు
# వెంటనే నెరవేర్చాలి

**నస్పూర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని, ఎమ్మార్పీఎస్ మంచిర్యాల టౌన్ ఇన్చార్జ్ డాక్టర్ చుంచు శంకర్ వర్మ అన్నారు. నస్పూర్ మండల కేంద్రంలోని, సిసిసి నస్పూర్ ఎం ఎం గార్డెన్ లో ఆదివారం ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల నియోజకవర్గ సదస్సు ను నిర్వహించినారు. ఎమ్మార్పీఎస్ మంచిర్యాల టౌన్ ఇన్చార్జ్, డాక్టర్ చుంచు శంకర్ వర్మ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా లోని, సిసిసి నస్పూర్ మండల కేంద్రానికి, సెప్టెంబర్ 6న మంద కృష్ణ మాదిగ వస్తున్నారని, అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉండే అన్ని మండలాల పెన్షన్ దారులందరూ, అధిక సంఖ్యలో తరలివచ్చి ఆ సభను విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 6000 పెన్షన్, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వివిధ రకాల చేయూత పెన్షన్స్ దారులందరికి 4000 రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చినారు. కానీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా పేదల పెన్షన్స్ ఎగబడుతున్న, రేవంత్ రెడ్డి సర్కారు పైన యుద్ధం చేయడం కోసం, పెన్షన్ దారులు అందర్నీ ఏకం చేయడం కోసం సెప్టెంబర్ 6న నస్పూర్ మండల కేంద్రానికి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోడిశాల రాజు, వికలాంగుల నాయకురాలు సుజాత వికలాంగుల జిల్లా అధ్యక్షులు రాజు, రాయల్ టాకీస్ మహిళా నాయకురాలు, గుడిసెల సమ్మక్క, శంకరమ్మ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ,కరాటే పోటీలలో మండల వాసుల ప్రతిభ

**కాసిపేట, ఆగస్టు 31,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన మంద విశ్వాని, మంద విశ్వతేజ కరాటే అండ్ కుంగ్‌ఫూలో ప్రతిభ కనబరిచారు. ఆదివారం




మందమరి కమ్యూనిటీ హాల్లో రెండవ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కుంగ్‌ఫు అండ్ కరాటే పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసీపీ రవీందర్,మందమరి ఎస్సై రాజశేఖర్,గ్రౌండ్ మాస్టర్ కంటెష్ పాల్గొన్నారు.మంద విశ్వాని 4వ తరగతి,విశ్వతేజ్ 2వతరగతి శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్నారు.ఆదివారం నిర్వహించిన పోటీలలో విశ్వాని ప్రథమ స్థానంలో నిలువగా, విశ్వతేజ్ తృతీయ స్థానంలో నిలిచారు. ఇరువురిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో రవీందర్, హరికృష్ణ, జెట్టి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



# వైభవంగా కుంకుమ పూజలు

**శ్రీరాంపూర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ లోని శివ భక్త గణేష్ మండలి ఆర్ కే 8 కాలనీ, భగత్ సింగ్ నగర్ లో కుంకుమ పూజ కార్యక్రమం లో మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు కలిసి భక్తిశ్రద్ధలతో సక్రమంగా ఎలాంటి ఆటంకాలు జరగకుండా కుంకుమ పూజ, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిఆర్ఎస్ నాయకుడు అల్లూరి శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అల్లూరి గంగమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు రోడ్డు ప్రమాదంలో గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం రాత్రి యశోద ఆసుపత్రి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ యూనియన్ నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ కైసర్ ఎన్నికైనట్లు టిఎంఓఏ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్ తెలిపారు.ఆదివారం రోజు మారుతి హోటల్ లో జరిగిన సమావేశంలో



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన వెల్లడించారు. అధ్యక్షులుగా షేక్ కైసర్,జనరల్ సెక్రెటరీగా మలెపు నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా కాల్వ అశోక్, అజయ్ జాయింట్ సెక్రటరీగా షేరు జితేష్ చంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ గా విశాల్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర కార్యవర్గం ఉపాధ్యక్షులుగా రాచ విజేత అశ్విన్,జాయింట్ సెక్రటరీగా సాయి శాంతన్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా సింగం శివప్రసాద్, బిట్లింగ్ శ్రీనివాస్ లను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్,ఉపాధ్యక్షులు వాసం భూమేశ్వర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ, స్టేట్ జాయింట్ సెక్రెటరీ మొహమ్మద్ నాసిర్ హైమద్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సాగర్ బాబు, చిలుముల వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు హాల్డింగ్ ఇప్పించినందుకు ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆవరణంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా పల్లె రాజు మాట్లాడుతూ.. ఎంపీ వంశీకృష్ణ మంచిర్యాల సింగరేణి ప్రాంత ప్రజల సౌకర్య%శీ% కోసం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు మంచిర్యాల స్టేషన్ లో హాల్టింగ్ ఇచ్చేందుకు పార్లమెంట్ లో గలమెత్తి కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖతో పలుమార్లు చర్చలు జరిపి



మంచిర్యాలలో హాల్టింగ్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపాల్ చైర్ పర్సన్ జంగం కళ , గోపు రాజం , పుల్లూరి కళ్యాణ్ , పలిగిరి కనకరాజు , బత్తుల వేణు,నేరెళ్ళ చంద్రయ్య ,కట్లా రమేష్ , పాల రాజు , బొనగిరి రవీందర్ , రాం సాయి , రాచర్ల సరేష్, కాసర్ల ప్రకాశ్ ,రామగిరి శ్రీనివాస్, నల్లూరి రాజు , రవీందర్, రామస్వామి , రాములు ,స్వరాజ్యం , మహిళా నాయకురాలు పుష్ప , సునీత , తదితరులు పాల్గొన్నారు.

# నిమర్జనం ప్రత్యేకం అందరికీ ఆదర్శం

**- హోరెత్తించే డీజే లా సౌండ్ లేకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం**

**- భజన కార్యక్రమాలతో గణనాథుని ని నిమర్జనం చేస్తూ ప్రత్యేకంగా నిలుస్తున్న బోరిగం శ్రీ హనుమాన్ గణేష్ మండలి నిర్వాహకుల పై ప్రత్యేక కథనం**

**సారంగాపూర్, ఆగష్టు 31, సూర్య మేజర్ న్యూస్:**

నిమజ్జనం రోజు హోరెత్తించే డీజే లా సౌండ్ రెండు మూడు రోజులపాటు నిమర్జనాన్ని కొనసాగిస్తూ, పోటాపోటీగా నిమర్జనం నిర్వహించడం ప్రస్తుతం నడుస్తున్న ట్రెండు, కానీ సారంగాపూర్ మండలంలోని బోరిగం శ్రీ హనుమాన్ గణేష్ మండలి వారు మాత్రం వీటన్నిటికీ భిన్నంగా ఎటువంటి డీజేలా సౌండ్ లేకుండా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా, భక్తి



పారవశ్యంతో, చూసే జనానికి కనువిందు కలిగేలా, నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిమర్జన సమయంలో పల్లకిలో ఆ గణనాథునిని ఊరంతా భజన కార్యక్రమాలతో ఊరేగింపు చేస్తూ అసలైన భక్తి భావాన్ని, చాటుతున్నారు. గత ఐదు



సంవత్సరాలుగా ఇదే పద్ధతిని అవలంబిస్తూ, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ఐదు రోజులపాటు నిత్యం నిష్ఠతో పూజలు నిర్వహిస్తామని, ఏలాంటి ఆడంబరాలకు పోకుండా, అందరిలో భక్తి భావం నిండేలా, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిమర్జనానికి ఒకరోజు ముందు ప్రత్యేకంగా భక్తి భావంతో నిండిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. గణనాధుని నిమర్జనానికి, డీజే లను వాడకుండా, ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఊరేగిస్తూ, భజన కార్యక్రమాలతో నిర్వహిస్తుండడంతో అధికారుల మన్ననలను పొందుతున్నారు.

# పాత్రికేయుడు వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలి

**- సామాజిక వేత్త డాక్టర్ నీలం సంపత్**

**లక్షెట్టిపేట, ఆగష్టు 31, సూర్య మేజర్ న్యూస్:**

పాత్రికేయుడు తన వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని ప్రముఖ సామాజిక వేత్త, రోడ్డు భద్రత సలహాదారు, ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ వ్యాసకర్త డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో 'సమాజంలో మీడియా పాత్ర' అనే అంశంపై జర్నలిస్ట్లకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెతికి, ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు. జర్నలిస్ట్లు భయం లేకుండా ఎలాంటి సంకోచం లేకుండా వార్తలు రాయాలని సూచించారు. వృత్తి




ధర్మాన్ని నిర్వహించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాలకులను, ప్రతిపక్షాలను ప్రజల మేలు కోసమే పని చేసేలా జర్నలిస్ట్ల వార్తలు ఉండాలన్నారు. బెదిరింపులకు భయపడకుండా ప్రజల కోసం మీడియా నిలబడాలన్నారు. ఎన్నో మంది ఎన్నో రకాలుగా త్యాగం చేస్తేనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పలు ఉదాహరణలతో వివరించారు. మీడియా అనేది సామాజిక బాధ్యత లో భాగమని, సమాజాభివృద్ధి కోసం మీడియా కు భారత రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని కల్పించారని గుర్తు చేశారు. అంతకు ముందు డాక్టర్ నీలం సంపత్ ను జర్నలిస్ట్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి చీకటి తిరుపతి, ట్రెజరర్ సందీప్ కుమార్, పాత్రికేయులు లక్ష్మీ రాజం, అత్తె సుధాకర్, నంది తిరుపతి, గనవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖను సన్మానిస్తున్న బొజ్జు పటేల్

**-కవ్వాల్ టైగర్ జోన్ లో భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడం సంతోషకరం : ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**జన్నారం, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్:**

కవ్వాల్ టైగర్ జోన్ నుంచి భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడం సంతోషకరం అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని అసెంబ్లీ చాంబర్ లో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ను ఖానాపూర్



ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కలిసి శాలువాతో సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా టైగర్ జోన్ గుండా భారీ వాహనాలకు అనుమతులు లేకపోవడంతో ఇక్కడి ప్రాంత ప్రజలు, వ్యాపారస్తులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందిని గుర్తించి భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడం నియోజకవర్గం ప్రజల తరఫున మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు చెప్పడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కవ్వాల్ టైగర్ జోన్ లో గల పాలగోరి ప్రాంతంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఆదివాసీల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. అలాగే అటవీ ప్రాంతంలో వర్షాలతో తెగిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయుటకు అనుమతించాలని కోరడం జరిగిందని, ఈ విషయంలో ఆమె సానుకూలంగా స్పందించడం జరిగిందని బొజ్జు పటేల్ తెలిపారు.

# సిరికొండలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన యత్నం

**సిరికొండ, ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం సిరికొండ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు బోయినవాడ్ అమోల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు



మాట్లాడుతూ మోదీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడిగా



నిలిచారని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే దేశవ్యాప్తంగా నిరసన ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమృత్ రావ్, మాజీ కో-ఆప్ సభ్యుడు మాణిక్ రావ్, నాందేవ్, భగవాన్, గంగాధర్, అంకుష్, గణేష్ తదితరులు, అలాగే మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 01 సెప్టెంబర్ 2025

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధరావత్ పంతుల నాయక్**
**-మందమర్రి ఏరియా నూతన కమిటీ నియామకం**
**-ఏరియా అధ్యక్షులుగా రాము నాయక్**

**మందమర్రి, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ అన్నారు. సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం 7856/2001 సమీక్ష సమావేశం ఆదివారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో నిర్వహించడం జరిగిందని బెల్లంపల్లి రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి భూక్య పరశురాం, లైజన్ అధికారి గుగులోత్ బాబు జాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏరియా సివిల్ ఇంజనీర్ బానోత్ రాము నాయక్, గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ దుప్ సింగ్, ఉపాధ్యక్షులుగా గుగులోత్ రాంబాబు %ఉ% రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ధారావత్ తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూక్య ప్రవీణ్, కోశాధికారిగా బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా భూక్యా రవి ని ఎన్నుకున్నారు. అలాగే మందమరి ఏరియా గనులు %ఉ% డిపార్ట్మెంట్ కమిటీలను ఎన్నుకున్నారు. కాసిపేట-2 గని నుండి బోడ కాసిం అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీగా భూక్యా అజయ్, కాసిపేట 1 నుండి ఫిట్ సెక్రటరీగా బి రాజ్ కుమార్ అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీగా బాలాజీ, కేకే 5 గని నుండి పిట్ సెక్రటరీగా ఆత్రం మారుతి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా గుగులోత్ రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ధారావత్ పంతుల నాయక్ మాట్లాడుతూ ముందుగా ఎన్నుకోబడిన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏరియాలోని గిరిజన సింగరేణి ఉద్యోగులు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా ఏరియా కమిటీకి తెలియజేయాలని లేనిపక్షంలో సెంట్రల్ కమిటీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సింగరేణి గిరిజన ఉద్యోగులు సమిష్టిగా ఉండాలని దక్కవలసిన హక్కుల గురించి పోరాడాలని అన్నారు. కొంతమంది కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సెంట్రల్ కమిటీ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. ఏరియాలో క్వార్టర్లు, రోస్టర్ పాయింట్ ప్రకారం గిరిజన ఉద్యోగులకి దక్కవలసిన పదోన్నతుల, తదితర విషయాల గురించి మాట్లాడారు. అనంతరం నూతన కేంద్ర కమిటీ సభ్యులను, ఏరియా కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఉపాధ్యక్షులు తారాచంద్, బెల్లంపల్లి ప్రెసిడెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి సేవలు మరువలేనివి

**- డీ టీ డీ ఓ జనార్ధన్**

**లక్షెట్టిపేట, ఆగస్టు 31, సూర్యా మేజర్ న్యూస్**

మల్లారెడ్డి సేవలు మరువలేనివని డీ టీ డీ ఓ జనార్దన్ అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహ సంక్షేమాధికారి మల్లారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని



మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మల్లారెడ్డి ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించడన్నారు.గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి, సంక్షేమానికి హెచ్ డబ్ల్యూ ఓ కీలక పాత్ర వహించాల్సి ఉంటుందన్నారు.ఎన్నో ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత మల్లా రెడ్డి కి దక్కుతుందన్నారు.ఇప్పటి వార్డెన్స్ కు మల్లా రెడ్డి ఆదర్శం గా నిలిచారన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మల్లా రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం పలువురు మల్లారెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వసతి సంక్షేమాధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**గుడిహత్నూర్ ఆగస్టు 31 మేజర్ సూర్యా న్యూస్:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను బిజెపి నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు కేంద్రే శివాజీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా



అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధానమంత్రి మోడీ మరియు ఆయన తల్లి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. భారతదేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి చూడలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోడీ పై మరోసారి ఇలాంటి వాఖ్యలు చేస్తే దేశమంతటా నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగర్ గోజే భరత్, బిజెపి నాయకులు సంబాజి చాటే, జునుగురు మహేష్, కుమార్ కేంద్రే, రాజేంద్రప్రసాద్, కిరణ్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమ పూజలు..

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 31, సూర్య మేజర్ న్యూస్**

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లోని ఫ్రెండ్స్ గణేష్ మండలి వద్ద ఆదివారం నిర్వాహకులు కుంకుమ పూజను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రవి కుంకుమ పూజా యొక్క మహత్యాన్ని భక్తులకు వివరించారు. కుంకుమ పూజ చేయడం అంటే



సాంక్షత్తు అమ్మవారి అనుగ్రహాన్ని పొందడానికి చేసే ప్రత్యేక పూజ అని తెలిపారు. దేవతల అనుగ్రహం, ఆశీస్సులు పొందడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని చెప్పారు. ఈ కుంకుమ పూజలో మహిళ భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఐబి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఐబి చౌరస్తాలో మొన్న బీహార్ సభలో నరేంద్ర మోడీ గారి గురించి అనుచిత వ్యాఖ్యలు రాహుల్ గాంధీ వారి అనుచరులు సభా వేదిక నుండి మాట్లాడడం సగం కాదని ఈరోజు ఐబి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉట్నూరు మండల అధ్యక్షులు బింగి.వెంకటేష్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దావుల బాలాజీ, మాజీ ఎంపిటిసి కందుకూరి రమేష్, మాజీ ఎంపిటిసి సాగర్ రాజేందర్, మాజీ సర్పంచ్ మాణిక్ రావు, కాలేరి గంగాధర్, ఉగ్గే విజయ్, పులి శ్రీకాంత్, అరవింద్, మహేందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం

**ముధోల్,ఆగస్టు 31,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల%శీ%లోని విటోలి తాండ లో అలాగే రాజు తండా, విటోలి గ్రామాలలో 5, వ రోజు పురస్కరించుకొని ఈ రోజు ముధోల్ మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమృజనోస్తవం అంగరంగ వైభవంగా



ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది. అలగే విటోలి తాండ లోనీ లడ్డు వేలం పాట ఉత్సాహంగా హొరహొాగ సాగింది ఆ యొక్క లడ్డు ను రాథోడ్ శేషరావు 7000 వేల రూపాయల కు దక్కించుకోవడం అలాగే గణేష్ ఆశీర్వాదాలు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలనీ గ్రామస్తులు కూడా అలాగే వివిధ గ్రామాల్లో గణేష్ నిమృజనోస్తవం అంగరంగ వైభవంగా ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో అలాగే బంజారా ఆడపడుచులు, పెద్దస్తులు యువకులు, కూడా నృత్యం చేస్తూ అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం ఉత్సాహంగా జరుపుకోవడం జరిగింది.

## ఘనంగా అన్నబహు సాటే 105 జయంతి వేడుకలు

**కుబీర్, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పార్డి (బి)గ్రామంలో సాహిత్య రత్న. లోక్సహిర్. అన్నబహు సాటే జయంతి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు మాదిగ సంఘం నాయకుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ గారు కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్ గోనేకర్ గారు హాజరు కావడం జరిగింది ఆనందరావు పటేల్ గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పేద మధ్యతరగతి వాళ్ళ కోసం కార్మిక కర్షకుల కోసము వాళ్ల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి తన నవలలు కథల రచనల ద్వారా అట్టాడు వర్గంలో ఉన్న దళిత జాతిల్లో తన రచనలు మంచి మార్గం వైపు నడవడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలుపడం జరిగింది. %చీ=×% బాజీరావు గారు మాట్లాడుతూ. రష్యా దేశంలో తను చేసినటువంటి పోరాటం వల్ల తను రచించిన విప్లవత్వక రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చినందుకు గాను రష్యా దేశంలో తన విగ్రహం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేకర్ కళ్యాణ్ గారు. ఆత్మ చైర్మన్ సిద్ధంవార్ వివేకనంద. గ్రామ మాజీ తాజా ఎంపీపీ సర్పంచ్ తూమ్ రాజేశ్వర్. మాజీ జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ వంకారే మోహన్. మాజీ ఎంపీపీ నాగేష్ సార్.మాజీ సర్పంచ్ శేఖర్. బిజెపి మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి. గులాబ్ నాయక్. మాజీ ఎంపీటీసీ కానోబ. అదేవిధంగా సోమాజీ. మోహన్. అన్నేవార్ గజేందర్. అన్నేవార్ శంకర్. సురేష్. సాయినాథ్. కొత్తూర్ శంకర్ పాల్గొనడం జరిగింది ఈ జయంతిలో పాల్గొనడం జరిగింది కొత్తూరు శంకర్ మాట్లాడుతూ తమ పిల్లలను బాగా చదివించి అన్నబాహు సాటే బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడిపియాలి మందకృష్ణ మాదిగ గారు తీసుకు వచ్చినటువంటి రిజర్వేషన్లను తమ పిల్లలకు కానుక ఇవ్వాలని తెలపడం జరిగింది.

## వందే భారత్ రైలు నిలుపుదలకు కృషి చేసిన ఎంపీ వంశీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మందమర్రి, ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలుకు మంచిర్యాల కాగజ్ నగర్ రైల్వేస్టేషన్ లలో నిలిచేందుకు పార్లమెంట్లో, రైల్వే అధికారులతో మాట్లాడి కృషి చేసిన పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని బి1 ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన



కార్యదర్శి సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి నాగపూర్ కు నడిచే వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో నిలుపుదల కోసం గత కొన్ని నెలల నుండి పార్లమెంటు సమావేశాలలో ఎంపి వంశికృష్ణ గలం వినిపించారని, మంచిర్యాల జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని, రైల్వే అధికారులతో చర్చించి వందే భారత్ రైలు నిలుపుదల కు కృషి చేసి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత గడ్డం కుటుంబానికే దక్కుతుందని, పెద్దపల్లి పార్లమెంటు ప్రాంతంలో చరిత్ర రాయాలన్న తిరగరాయాలన్న గడ్డం ఫ్యామిలీకే సాధ్యమన్నారు. అనంతరం మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, చెన్నూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ లు మాట్లాడుతూ వంశీకృష్ణా ఎంపీగా గడిచిన 18 నెలల కాలంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రానున్న కాలంలో కూడా ఎంపీ వంశీతో వెన్నంటే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి హఫీజ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు ఖలీల్, కలీల్, బండి శంకర్, మంకు రమేష్, ఎర్ర రాజు, తుంగపిండి విజయ్, వీరన్న, మహంత్ అర్జున్, మందమర్రి అధ్యక్షులు ఉదయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి, జనరల్ సెక్రటరీ బియ్యపు రవికిరణ్, మూడారపు శేఖర్, ధనుక్ రాజేష్, మహేష్, గణేష్, చోటు, సతీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని దివ్య నగర్ కాలనీలో ఘనంగా జేష్ఠ లక్ష్మీదేవి పూజా నిర్వహణ

**నిర్మల్ ఆగస్టు 31, సూర్య మేజర్ న్యూస్**

జేష్ఠ లక్ష్మీదేవి పూజను ఆదివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకుడు సదాశివశర్మ నివాసంలో లక్ష్మీదేవి ప్రతిమలను అలంకరించి వైభవోపేతంగా పూజాది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడు జేష్ఠ లక్ష్మీదేవి పూజను భాద్రపద శుక్ల అష్టమి రోజున నిర్వహించుకుంటున్నట్లు సదాశివశర్మ తెలిపారు. ఈ పూజ కార్యక్రమానికి పట్టణంలోని పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారికి అన్న ప్రసాద వితరణ చేసారు.

